


## నల్లమలలో 154 ఏళ్ల తర్వాత కనిపించిన అడవి దున్న

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 04 గురువారం సంపుటి : 28 సంచిక : 160

# సమస్యల లోగిళ్ళు.. ఇందిరమ్మ కాలనీ లో ఇళ్లు


## - మా కాలనీ సమస్యలు తీరేనా అంటున్న మహిళలు



(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

మార్కాపురం పట్టణంలోని శివారు ప్రాంతం అది. దశాబ్దాల కాలంగా అక్కడ ప్రజలు నివాసం ఉంటున్నా, ఆ పరిసర ప్రాంతాల అభివృద్ధి మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు పడని వైనం కనిపిస్తుంది.అనేక సంవత్సరాలుగా అనేక సమస్యలపై స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికో అధికారులు, పాలకులు మాత్రం పట్టించుకోకుండా గాలికి వదిలేశారు. మార్కాపురం పట్టణంలోని పలు వార్డులకు సంబంధించిన నిరుపేదలు, ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ గృహాలలో ఇల్లు కట్టుకొని అక్కడే నివాసం ఉంటున్నారు. అయితే ఈ ప్రాంతంలో సరైన రహదారులు లేకపోవడం, మంచినీటి సౌకర్యం లేకపోవడం, రవాణా వసతి లేకపోవడంతో ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. ప్రభుత్వం రేషన్ బియ్యం ఇంటి వద్దకే పంపిస్తున్న తరుణంలో ఈ ప్రాంతానికి మాత్రం రేషన్ బండి రాదు. ఎందుకంటే ఇక్కడ నివాసం ఉండేవారు పట్టణంలోని పలువార్డులకు సంబంధించిన వారు కావడంతో వీళ్లే ఆ వార్డులకి వెళ్లి బియ్యం తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉంది. అంతేకాదు ఇతర సమస్యలు మంచినీటి సమస్య, విద్యుత్ సమస్య, రవాణా సమస్య, రోడ్లు ఇలా అనేక సమస్యలు ఈ కాలనీ చుట్టూ కమ్మేసుకున్నాయి. అధికారులు ఎన్నిసార్లు చెప్పినా ఏమాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం. ఇంకా చెప్పాలంటే ఈ ప్రాంతం 2లో

## ప్రకాశం జిల్లా ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా




### - రాష్ట్ర మంత్రి లోకేష్

అగ్ని న్యూస్, ఒంగోలు: ప్రకాశం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేషన్ హామీ ఇచ్చారు. బుధవారం జిల్లాకు చెందిన టిడిపి యువ నేత రాయపాటి జగదీష్ మంత్రి లోకేష్ ను కలిసి జిల్లాలోని సమస్యలను ప్రస్తావించారు ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఇవ్వగలంపాదయాత్రలు పరిశీలించిన అనేక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని జగదీష్ తెలిపారు. ప్రకాశం జిల్లా విశ్వవిద్యాలయం, త్రిబుల్ ఐటీ లతో పాటు రామాయపట్నం పోర్ట్ ను ప్రకాశం జిల్లాలో కలపాలని కోరామని తెలిపారు. పారిశ్రామిక రంగంగా దొనకొండను అభివృద్ధి చేయాలని అంబేద్కర్ జాతీయ సహకార బ్యాంక్ ఏర్పాటు చేసి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులన్నీ కూడా ఆ బ్యాంకు ద్వారా ఉపాధి నిమిత్తం యువతకు అందించాలని రాయపాటి జగదీష్ కోరగా లోకేష్ కచ్చితంగా మీరు ఇచ్చిన వినతి పత్రంలో అన్ని పరిశీలించి మీకు ఫోన్ చేస్తామని ప్రకాశం జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని మంత్రి లోకేష్ అన్నారని జగదీష్ తెలిపారు.

## వారాహి అమ్మవారి విగ్రహం సమర్పించిన కందుల రామిరెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి వారి దేవస్థానం లో టీడీపీ పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జి కందుల రామిరెడ్డి,ఆయన ధర్మపత్ని పద్మప్రియ పూజలు నిర్వహించారు. అమ్మవారి దేవస్థానము నందు వారాహి, రాజశ్యామల అమ్మవార్ల పంచ లోహ విగ్రహాలని సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారి విగ్రహాలకు సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ వాలిచర్ల కేశవరావు, కందుల రామిరెడ్డి దంపతులకు శేష వస్త్రాలు అందచేశారు.

## నల్లమలలో 154 ఏళ్ల తర్వాత కనిపించిన అడవి దున్న

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్,నంద్యాల: జిల్లాలోని ఆత్మకూరు డివిజన్ పరిధిలోని బైర్లూటి రేంజ్ లో అడవి దున్న ఒకటి కెమెరా ట్రాప్లో కనిపించింది. 1870 తర్వాత అడవి దున్న ఇక్కడ కనిపించడంతో ఫారెస్ట్ సిబ్బంది సైతం ఆశ్చర్య పోతున్నారు. వెలుగోడు రేంజ్ లో ఈ ఏడాది జనవరిలో మొదటిసారి అడవి దున్నను గుర్తించామని..అదే అక్కడికి వెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ దున్న కర్ణాటక వైపు నుంచి కృష్ణా నదిని దాటి నల్లమల లోకి ప్రవేశించి ఉంటుందని భావిస్తున్నారు.

## సమస్యల లోగిళ్ళు.. ఇందిరమ్మ కాలనీ లో ఇళ్లు

**మొదటి పేజీ తరువాయి**

మార్కాపురం మండల పరిధిలోకి వస్తుంది.ఇక్కడ నివసించే వారేమో మార్కాపురం పట్టణ వాసులు. ఓట్లప్పుడు పట్టణ ఓటర్లుగా పరిగణిస్తూ ఓట్లు వేపించుకుంటున్న రాజకీయ పార్టీలు, వారి సమస్యలు తీర్చేటప్పుడు మునిసిపల్ కమిషనర్ దగ్గరికి వెళ్లాలా, ఎంపీడీవో దగ్గరికి వెళ్లాలా అనే విషయంపై తర్జనభర్జనలు పడుతుంటారు. ఇప్పటికైనా పాలకులు మా సమస్యలు విని మమ్మల్ని ఆదుకోవాలని ఇందిరమ్మ కాలనీవాసులు వేడుకుంటున్నారు.

## సాయి భక్తులుచే సాయి భిక్షా



అగ్ని న్యూస్,మార్కాపురం: గురుపౌర్ణమి ఉత్సవాలలో భాగంగా నెహ్రూ బజార్ షిరిడీ సాయిబాబా మందిరం నందు జూన్ 30 ఆదివారం నుంచి జులై 3 బుధవారం వరకు 4 రోజులు పాటు మార్కాపురం పట్టణం లో సుమారు 200మంది షిరిడీ సాయిబాబా మహిళా సేవా సమాజ్,సాయి భక్తులచే సాయి భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ నాలుగు రోజులు పట్టణం లోని అందరి గృహాల నుంచి సాయి భక్తులు భిక్ష స్వీకరించి సాయి భిక్ష కార్యక్రమం జయప్రదం చేశారు. జులై 4 గురువారం నుంచి జూలై 10 బుధవారం వరకు వారం రోజులు సాయిబాబా మందిరం నందు ఆధ్యాత్మిక వేత్తలచే వారం రోజులపాటు సప్తాహ ప్రవచన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మందిర నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందిరం కోశాధికారి పి వి ఎల్ ఎన్ వి నాగరాజు, ఉపాధ్యక్షులు రామడుగు గోపి,యువ సేవా సమాజ్ అధ్యక్షుడు గోపాలుని కృష్ణ మోహన్, పవన్, కరీం, విజయ్, పాలగిరి వెంకటేశ్వర్లు,మధు, మహిళా సేవా సమాజ్ సభ్యులు, యువ సేవా సమాజ్ సభ్యులు, సాయి భక్తులు పాల్గొన్నారు.

పంతులు
మొబైల్స్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర,
మార్కాపురం



## నేటి నుంచి సదరం స్లాట్ బుకింగ్

అగ్ని న్యూస్, మార్కాపురం: వైకల్య ధ్రువీకరణ పత్రాల కోసం నిర్వహించే సదరం స్లాట్ బుకింగ్ శిబిరాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి.ఈ మేరకు వైద్యారోగ్య శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది.జులై నుంచి సెప్టెంబర్ వరకు వైకల్య నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని తెలిపింది.ఇందుకోసం మీసేవా, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ముందస్తు స్లాట్లను బుక్ చేసుకోవచ్చని పేర్కొంది.

## సర్పంచమ్మ మమ్మల్ని కరుణించవా అమ్మా!

### - 30 నెలలుగా జీతాలు రాలేదని కార్మికుల ఆవేదన



అగ్ని న్యూస్, గిద్దలూరు: సర్పంచమ్మా మీరు కానీ, మీ మామ కానీ చెప్పిన పనల్లా చేశాము. మేము చేయకూడని పనులన్నీ చేశాము. మమ్మల్ని కరుణించమ్మా , మాకు జీతాలు ఇప్పించమ్మా అంటూ కార్మికులు వేడుకున్నారు.ఇది కొమరోలు గ్రామ పంచాయితీ స్వచ్ఛ భారత్ కార్మికుల ఆవేదన.30 నెలలుగా వేతనాలు ఆపేసినా గ్రామ సర్పంచ్కు ఎలాంటి కష్టం లేకుండా రోజులు గడుస్తూ ఉండవచ్చు. కానీ పారిశుధ్య కార్మికులకు 5 వేళ్ళు నోట్లోకి వెళ్ళాలి అంటే వాళ్ళు కష్టం చేస్తేనే ఇలాంటి కష్టాన్ని కూడా పంచాయితీలో నిధులు లేవంటూ మాట దాట వేస్తున్నారనీ, ఆ కష్టాన్ని కూడా సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.15వ ఆర్థిక సంఘం నిధులు ఏమయ్యాయి?, గ్రామ పంచాయితీ లో ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్న పన్నులు ఏమయ్యాయి? సర్పంచమ్మా ఒక్కసారి కరుణించమ్మా.. 1 కాదు.. 2 కాదు 30 నెలల జీతాలమ్మా.. కరుణించమ్మా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## మోసంపై అన్నదాతల ఆక్రోశం

### - మోసగాడికి దేహశుద్ధి

అగ్ని న్యూస్, మార్కాపురం: మండలంలోని గొట్టిపడియ రైతులను మోసం చేసిన బిరుదులనరవ గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు రాగి వెంకటరెడ్డి పై రైతులు చేయి చేసుకున్నారు.గొట్టిపడియ రైతుల వద్ద మిర్చి కొనుగోలు చేసి 1.30 కోట్ల వరకు నగదు కాజేశాడని వెంకటరెడ్డి మీద ఫిర్యాదులు ఉన్నాయి.పలు ప్రాంతాల్లో సుమారు 10 కోట్ల వరకు రైతులు, వైకాపా నేత రాగి వెంకటరెడ్డి చేతిలో మోసపోయినట్లు సమాచారం.గత మూడేళ్లుగా వెంకటరెడ్డి, వైకాపా నేత అండదండలతో చెలరేగి పోయాడు.గతంలో పోలీసులకు పిర్యాదు చేసినా ప్రయోజనం లేదని రైతులు వాపోయారు. దీంతో బుధవారం పొలాల్లో ఉన్న రాగి వెంకటరెడ్డి ని నిలదీసి, కోపంతో రైతులు దాడి చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. కాగా కిడ్నాప్ చేశారంటూ పోలీస్ స్టేషన్ లో వెంకటరెడ్డి బంధువులు పిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

## ఎల్ఐసి యూనిట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు





అగ్ని న్యూస్,మార్కాపురం: మానవసేవే మాధవ సేవగా భావించి నిరుపేద పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో హెల్పింగ్ హాండ్స్,ఎల్ఐసి సంయుక్త ఆధ్వర్యంలో ఎలిసి ఐసిఈయు 74 వ వార్షికోత్సవ సందర్భంగా మార్కాపురం ఎల్ఐసి యూనిట్ వారి ఆర్థిక సహకారంతో ప్లేట్లు, గ్లాసులు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక రుగ్మత గల వికలాంగుల ఆశ్రమ పిల్లలకు భోజనం చేయడానికి 25 భోజనం ప్లేట్స్, 25 గ్లాసులతో పాటు భోజన సదుపాయం, వీధుల వెంబడి రోడ్లమీద నివసిస్తూ ఎటువంటి జీవనాధారం లేని వృద్ధులకు అనాథలకు భోజన సదుపాయం, దుప్పట్ల పంపిణీ కార్యక్రమం మార్కాపురం ఎల్ఐసి యూనిట్ వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించిన మార్కాపురం ఎల్ఐసి యూనిట్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాగే దాతలు స్పందించి ముందుకు వచ్చి ఆర్థిక సహాయ సహకారాలు అందించినచో భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తూ ఎవరైనా దాతలు ఈ నిత్య భోజన సదుపాయానికి సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందజేయాలన్నచో 9603580633 నెంబర్ ని సంప్రదించాలని తెలిపారు. ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమాలలో మార్కాపురం యూనిట్ ఎల్ఐసి సభ్యులు హోంగార్డు చెన్నుపల్లి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో పిచ్చి చెట్లు తొలగింపు



అగ్ని న్యూస్,కొమరోలు: కొమరోలు నుంచి గిద్దలూరు కి వెళ్లే రహదారిలో ముక్తాపురం రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న పారం చెట్లు పిచ్చి మొక్కలను దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తొలగించడం జరిగింది. ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుచున్న నేపథ్యంలో బుధవారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లోక్కు శరత్ బాబు, ముక్తాపురం గ్రామ సర్పంచ్ రమణారెడ్డి, కారుమంచి చిన్న పీరయ్య, రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి ఆకలి తీర్చే రైతుల ముఖంలో ఆనందం చూడాలి



- గిద్దలూరు వ్యవసాయ శాఖ ఏడి బాలాజీ నాయక్
- ఆహార కొరత లేకుండా కష్టించే శ్రమజీవులు రైతులే అన్న బిజెపి నాయకులు

### - ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అవార్డ్స్ తో ఉత్తమ రైతులకు సత్కారం

అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని గిద్దలూరు వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆద్వర్యంలో ప్రపంచ వ్యవసాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ రైతులకు స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటం, శాలువాతో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి,ఆధ్వర్యంలో ఘనంగా రైతులను సన్మానించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న గిద్దలూరు వ్యవసాయ శాఖ సంచాలకులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులకు రైతే ఆదర్శంగా అధిక పంటలు పండించి ముందుండాలన్నారు.ప్రతి రైతు ముఖంలో ఆనందం చూడడమే వ్యవసాయ శాఖ అధికారుల అలాగే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉద్దేశం అన్నారు. రైతులు తక్కువ పెట్టుబడులతో ఎక్కువ పంటలు పండించడానికి అలవాటు పడాలన్నారు.అధికంగా పురుగు మందులు వాడ కూడదనీ, అవకాశమున్న చోట డ్రిప్పు స్పింకులర్లను ఉపయోగించుకోవాలన్నారు. అలాగే పాడి కి అనుసంధానంగా రైతులు కోళ్లను విరివిగా పెంచు కోవాలన్నారు. ఉత్తమ రైతులు మాట్లాడుతూ ఒకసారి పంట బాగా వచ్చిందంటే వచ్చే సంవత్సరం నాసిరకమైన విత్తనాలు తో రైతులు మోసపోతున్నారన్నారు. నాసిరకం విత్తనాలను కొత్త కొత్తగా వచ్చే బయో పెస్టిసైడ్ లను తనిఖీ చేసి వ్యాపారస్తుల నుండి రైతులను కాపాడాలన్నారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల వ్యవసాయ అధికారి భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా, భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి ఆంజనేయులు, జిల్లా ఎస్ సి సెల్ మట్టేమల పుల్లయ్య, కంభం మండలం నుండి వెంకట్, నరేష్, ప్రకృతి వ్యవసాయదారులు గిద్దలూరు మండలం రైతు కాకనూరు తిరుపాల్ రెడ్డి, ఆర్టికల్చర్ రైతు బి పేట మండలం ఆర్టికల్చర్ రైతులు రవి, పద్మ, కొమరోలు మండలం తోట వెంకటేశ్వర్లు, మిల్లెట్స్ పండించే రైతులు సన్మానంలో పాల్గొన్నారు.



## వైద్యులు దేవుళ్ళతో సమానం

అగ్ని న్యూస్,కొమరోలు: తాటిచెర్ల మోటులో ఉన్న ఆయుర్వేద వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి అన్నారు.మండలంలోని మోటు గిద్దలూరు మండలం సంజీవరావుపేట,గిద్దలూరు పట్టణమునందు డాక్టర్స్ డే పురస్కరించుకొని బుధవారం ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి భారతరత్న ఇవ్వాలనే ప్రచారంలో భాగంగా వారి చిత్రపటము, శాలువాతో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ సంఘసేవకులు బి యస్ నారాయణరెడ్డి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు ఘనంగా సత్కరించారు.అనంతరం బి యస్ నారాయణరెడ్డి, ఏం శ్రీకాంత్ మాట్లాడుతూ డాక్టర్ బిధాన్ చంద్రరాయి జయంతి జులై 1 న ఆయన పేరు మీద వైద్య దినోత్సవం గా పిలుచుకోవడం జరుగుతుందన్నారు. ఆయన పశ్చిమబెంగాల రెండవ ముఖ్యమంత్రిగా కూడా పనిచేశారన్నారు. ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా పాల్గొన్నారనీ, అత్యంత వైభవముగా ఆయన జయంతిని దేశవ్యాప్తంగా వైద్యులు పండుగలాగా జరుపుకునేటువంటి రోజన్నారు.వైద్యులు దేవుళ్ళతో సమాణమనీ గౌరవంగా కొమరోలు మండలం తాటిచెర్ల మోటు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ సతీష్ బాబు ఏం డి గిద్దలూరు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రి పంటి డాక్టర్ అబ్దుల్,సంజీవరావుపేట డాక్టర్ సుమయా, రామరత్న ఆసుపత్రి యజమాని డాక్టర్ కిరణ్ కుమార్ ఎం ఎస్ లను బుధవారం స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటం దుశాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిన్ని సేవా సంస్థ వ్యవస్థాపకులు మాగులూరి శ్రీకాంత్, భారతీయ జనతా పార్టీ గిద్దలూరు రూరల్ మండల అధ్యక్షులు,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# 117 జీవోను రద్దు చేయాలి

## - ఎస్టీయు నేత ఎర్రయ్య



అగ్ని న్యూస్, తర్లుపాడు: ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసిన 117వ జీవోను రద్దు చేసి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు కే ఎర్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తర్లుపాడు మండలం ఎస్ టి యు మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రయ్య మాట్లాడుతూ నూతన ప్రభుత్వం 117 వ జీఓను రద్దుచేసి ఉపాధ్యాయులకు భారంగా ఉన్న యాప్ ను తొలగించి తల్లికి వందనం కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే అందచేస్తే ప్రభుత్వ పాఠశాలలో మీరు అనుకున్నట్లు బలోపితం అవుతాయి. కావున వెంటనే ఈ తల్లికి వందనం కార్యక్రమాన్ని ఎవరికి అందజేసేది వీలైనంత త్వరగా తెలియజేయవలసిందిగా కోరడమైనది .అలాగే 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు సిపిఎస్ కాకుండా ఓ పి ఎస్ అమలు చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులలో డీఎస్సీ నిర్వహించే లోపు విద్యావాలంటీర్లను నియమించి ,బోధనను కొనసాగించే విధంగా చేయాలని ప్రతి ఉన్నత పాఠశాలకు డేటా ఆపరేటర్ ఇవ్వాలని ప్రతి ఎం ఆర్ సి కి ఒక జూనియర్ అసిస్టెంట్ పోస్టును మంజూరు చేయాలని ఉపాధ్యాయులకు పదోన్నతులు షెడ్యూల్ను ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరడ మైనది. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ కన్వీనర్ ఎస్.కె మౌలాలి, తర్లు పాడు మండల శాఖ అధ్యక్షులు కే జగన్ బాబు, ప్రధాన కార్యదర్శి ఎస్కే నజీర్, ఎస్టియు మండల నాయకులు సిహెచ్ కాశయ్య, కేవీ నారాయణ పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరేలా కృషి చేయాలి - ఎంఈఓ




అగ్ని న్యూస్,పెద్దారవీడు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరే విధంగా చేపట్టిన నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు గ్రామంలో మండల విద్యాశాఖ అధికారి పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ  బడి ఈడు పిల్లలు అందరూ కచ్చితంగా పాఠశాలల్లో చేరాలని, పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయసిబ్బంది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెంచేలా,ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకుంటూ నాణ్యమైన విద్య అందించేలా కృషి చేయాలని సూచించారు.ఈ ర్యాలీలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీ.వీ కృష్ణారెడ్డి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.వేణు, కృష్ణారెడ్డి,ప్రసాద్, సునీత పి ఈ టి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# చంద్రబాబుతో భేటీ అయిన మందకృష్ణ మాదిగ



అగ్ని న్యూస్,  అమరావతి:  ఆంధ్రప్రదేశ్  ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఎమ్మార్పీఎస్  అధినేత మంద కృష్ణ మాదిగ  విజయవాడలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధులతో సమావేశం కావడానికి సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి ని మంద కృష్ణ మాదిగ  కోరారు.అందుకు చంద్రబాబు నాయుడు  సానుకూలంగా స్పందించి వారం, పది రోజుల్లోనే భేటీ అవుదామని అన్నారు.ఈ కార్యక్రమంలో మంద కృష్ణ మాదిగ వెంట ఎమ్మార్పీఎస్  రాష్ట్ర అధ్యక్షులు డా.వై కె విశ్వనాథ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ  ఉన్నారు.

# నాగబాబు తో డాక్టర్ గౌతం రాజు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర బాబును ఎర్రగొండపాలెం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జి డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజ్ బుధవారం కలిశారు.ఈ సందర్భంగా ఇటీవల ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని దోర్నాల పట్టణం లోని నీటి సమస్య గురించి నాగేంద్రబాబు కు వినతి పత్రం అందించారు.వెంటనే ప్రకాశం జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి వాటర్ సమస్య త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.


ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
A.V.RAMBABU
Chairman, M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
EAPCET/ECET CODE KCIT
MBA/ICET CODE KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
KITS
KITS


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)